COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,
**తేది : 07 మే, 2022.**

## వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలి : సిపిఐ(యం) డిమాండ్

రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించటాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.

ఇది వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టి కుంగదీస్తుంది. ఇప్పటికే సంక్షోభంలో నిండా మునిగిన రైతాంగం అప్పులతో, ఆత్మహత్యలతో సతమతమవుతున్నది. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టడం వల్ల సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి రుణాలు తెచ్చుకోవడం కోసం పెట్టిన షరతుల్లో ఇదొకటి. కేంద్రప్రభుత్వ షరతులకు తలొగ్గి రైతులపై భారం మోపడం దారుణం. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని రైతులకు, రైతు సంఘాలకు సిపిఎం విజ్ఞప్తి చేస్తున్నది. ప్రస్తుతం వెంటనే బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకపోయినా భవిష్యత్తులో నగదు బదిలీ పథకం ఎప్పుడైనా ఆగిపోయే అవకాశం ఉంది. వంటగ్యాస్ సబ్సిడీ నగదు బదిలీ అనుభవం అదే. ప్రభుత్వాలు మారినా, ఖజానా నిండుకున్నా, ప్రభుత్వ విధానం మారినా, డిస్కంలు ప్రైవేట్ పరమైనా, వ్యవసాయదారులపై బిల్లుల మోత పడక తప్పదు. సకాలంలో బిల్లులు చెల్లించకపోతే వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా ఆగిపోయే ప్రమాదం ఉన్నది. అది రైతు మెడచుట్టూ ఉరితాడుగా వేలాడుతూనే ఉంటుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో మొదటి సంతకంతో ప్రారంభమైన ఉచిత విద్యుత్తుకు ఈ రూపంలో మంగళం పాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

కనుక ఉచిత విద్యుత్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. రైతులపై విద్యుత్ భారం మోపకుండా తెలంగాణ ప్రభుత్వ తరహాలో కేంద్ర ప్రభుత్వ షరతులకు వ్యతిరేకంగా పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి